ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -98

ఆదివారం 26 జులై 2026

# ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం



**ఆగస్టు నుంచి ఏపీలో సంజీవని ఆరోగ్య పథకం అమలు**

**ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్**

**వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ**

**గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ**

**పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు**

## 'సంజీవని'.. సద్వినియోగం చేసుకోండి

**: కర్నూలు జిల్లా ఆస్పరిలో సీఎం చంద్రబాబు**




**కర్నూలు జిల్లా/ఆలూరు, జూలై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు.

**సంజీవని.. సమగ్ర ఆరోగ్య వ్యవస్థ**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..

మిగతా 2లో.

# ధర్మేంద్రప్రధాన్ రాజీనామా..!

**నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తప్పుకొంటున్నట్లు ప్రకటన**

**గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య**

**వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి**

**యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం**

**మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్**



**ఢిల్లీ జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు

మిగతా 2లో.

# డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలి

**నీట్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేశారని జగన్ వ్యాఖ్య**

**ఎన్డీఏ ప్రమాణాలను ఏపీలోనూ పాటించాలని సూచన**

**కొడుకును కాపాడుకుంటారా అంటూ సీఎంకు జగన్ ప్రశ్న**



**అమరావతి,జులై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారని, ఇది ఎన్డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనానికి నిదర్శనమని వైసీపీ అధినేత జగన్

మిగతా 2లో.

# డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

**నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ**

**విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ**

**36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన**

**కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన**



**ఢిల్లీ జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):** నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం

మిగతా 2లో.

# ఎపిలో ఓటర్ల సంఖ్య 4,16,27,694

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడి**



**అమరావతి,జులై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,16,27,694గా నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్) పక్రియలో భాగంగా

మిగతా 2లో.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

అప్పుడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి

తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్




2లో.

# పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి..

**శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు**

**పొగాకు రైతుల సమస్యలపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**తాత్కాలిక ఉపశమనం కాదు, శాశ్వత పరిష్కారం కావాలన్న సీఎం**

**రైతులను ఆదుకునేందుకు కేంద్ర బృందం మూడు ప్రతిపాదనలు**

**బయ్యర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు..**



2లో.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్..

**040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు**

**ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది**

**లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ**



**హైదరాబాద్ ,జులై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం హౌసింగ్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి ఎలాంటి అపోహలకు

మిగతా 2లో.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా..!

వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసి రీ-ఎగ్జామ్ నిర్వహించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

20 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని ప్రధాన్ చెప్పారు. పరీక్షా మాఫియా వల్ల ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో మొదటి రోజు నుంచే తాను బాధ్యత తీసుకున్నానని తెలిపారు. అయితే రీ-ఎగ్జామ్ ఫలితాల సమయంలో కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు.

గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని, ఇది వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దేశ వ్యతిరేక శక్తులు ఈ అంశాన్ని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా కాపాడేందుకు, వారు చదువుపై దృష్టి పెట్టేలా చేయడానికే తాను రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ప్రజాసేవను ఇకముందు కూడా కొనసాగిస్తానని పేర్కొన్నారు. కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సీజేఐ చేసిన వ్యాఖ్యలతో పుట్టిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ).. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో అవకతవకలపై 2026 జూన్ నుంచి ఉద్యమం మొదలుపెట్టింది. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఢిల్లీలోని జంతర్‌మంత్ వేదికగా సాగిన ఈ పోరు అనతి కాలంలో అనూహ్య ఆదరణను సొంతం చేసుకుంది. జులై 20న పార్లమెంట్ ముట్టడి లక్ష్యంగా తలపెట్టిన 'చలో సంసద్' కార్యక్రమంతో ఉద్యమం మరో స్థాయికి చేరింది. పోలీసుల లాఠీఛార్జి, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలతో దేశవ్యాప్తంగా యువత, ప్రముఖులు తమ గొంతుకను వినిపించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం విద్యార్థులతో చర్చలు ప్రారంభించింది. స్వయంగా ప్రధాని ఉద్యమాన్ని చల్లార్చేందుకు ప్రకటనలు చేశారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే సంబంధిత చట్టాలను సైతం కఠినతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులతో శుక్రవారం రెండు దఫాలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. వాటిలో నీట్ పేపర్ లీక్ వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసన చేపట్టిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోబోమని హామీ వంటి వాటికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో వాంగ్‌చుక్ సైతం తన దీక్షను విరమించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాత్రం సంశయించింది. కానీ, విద్యార్థులు ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో మంత్రి రాజీనామా చేయక తప్పలేదు.

# ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం

విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ-ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.



**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ**

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

**ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్‌ను**

సభ అనంతరం అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాను గత పాలకుల్లా పరదాలు కట్టుకుని, చెట్లు నరికించి సభలు పెట్టడం లేదని, ప్రజల మధ్యకు నేరుగా వస్తున్నానని అన్నారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని, ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

# పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి..

**అమరావతి,జులై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉన్నతస్థాయి బృందాన్ని రాష్ట్రానికి పంపింది. శనివారం కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ భేటీ అయ్యారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు రూపొందించిన మూడు కీలక ప్రతిపాదనలపై కేంద్ర బృందం సీఎంతో చర్చించింది. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఏటా ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. "తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యూహాలతో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. అందరి సమష్టి బాధ్యతతోనే ఇది సాధ్యం" అని ఆయన అభిప్రాయపడ్డారు. పంటను నిల్వ ఉంచుకుని ధరలు స్థిరపడ్డాక అమ్ముకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చర్చలను ముందుకు తీసుకెళ్లి, పరిష్కారం కనుగొనాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి సూచించారు. సీఎం సూచనల మేరకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పొగాకు బయ్యర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, బయ్యర్లు కూడా సహకరించాలని కోరారు. తదుపరి చర్చల కోసం సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని రైతుల కష్టాలను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

**హైదరాబాద్,జులై 25 ,(రిపబ్లిక్ న్యూస్):** చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

# డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు. నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు

# ఎపిలో ఓటర్ల సంఖ్య 4,16,27,694

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓటర్ల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించారు. అత్యధికంగా 44,89,488 మంది ఓటర్లకు సరైన అడ్రస్ లేదని సీఈఓ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,22,174 మంది ఓటర్లు మరణించినట్లు వెల్లడించారు. అలాగే, 14,43,886 మంది ఓటర్లు మరో చోటుకు బదిలీ అయ్యారని, ఇతర ప్రాంతాల్లో కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 7,37,216 గా ఉందన్నారు. ఆచూకీ లభించని ఓటర్ల సంఖ్య 7,77,885 గా తేలిందని సీఈఓ తెలిపారు. అలాగే ఇతర కేటగిరీల కింద మరో 8,327 మంది ఓటర్లు ఉన్నారని వివేక్ యాదవ్ వివరించారు. అర్హులైన వారు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 30 వరకు సరైన డాక్యుమెంట్లను చూపించి, మరలా ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు సీఈఓ వివేక్ యాదవ్ ప్రకటించారు.

# డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలి

పేర్కొన్నారు. ఇదే నైతికతను ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్ష నిర్వహణలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని కూడా జగన్ ప్రశ్నించారు. "ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ, సీఎం చంద్రబాబు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?" అని నిలదీశారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ పాటిస్తున్న ప్రమాణాలను రాష్ట్రంలో ఎందుకు విస్మరిస్తున్నారని జగన్ తన పోస్టులో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్..

తావులేకుండా పూర్తి సమాచారం అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలు దళారులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఫోన్ చేసి అధికారిక సమాచారం పొందాలని సూచించారు. ఈ కాల్ సెంటర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో సమాచారం అందిస్తుందని తెలిపారు.

దరఖాస్తు చేసుకునే సమయంలో కేవలం ఆధార్ నంబర్ ఉంటే సరిపోతుందని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ సమయంలో ఆ పత్రాలను సమర్పించవచ్చన్నారు. దరఖాస్తు సమయంలో రూ.10,000 ఈఎండీని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించాలని తెలిపారు. ఒకవేళ లాటరీలో ఇల్లు కేటాయించకపోతే, ఆ మొత్తం తిరిగి అదే ఖాతాకు జమ అవుతుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివసిస్తున్న వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని మంత్రి వివరించారు. దరఖాస్తుదారుడికి గానీ, కుటుంబ సభ్యులకు గానీ ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదన్నారు. సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1దీఎఖ ఫ్లాట్‌ను నిర్మిస్తున్నామని, దీని మార్కెట్ విలువ రూ.40-60 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుండగా, లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీంతో పాటు 20 నుంచి 25 గజాల అవిభాజ్య వాటా (ఖజా) స్థలాన్ని కూడా లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పొంగులేటి తెలిపారు. అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హుల సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి పాల్గొన్నారు.ດ

# కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి

**ప్రస్తుతం ఆహారం, పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగానూ జోషి బాధ్యతలు**

**ఢిల్లీ జులై 25,(రిపబ్లిక్ న్యూస్):**



దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వివాదం కేంద్ర మంత్రివర్గంలో కీలక మార్పుకు దారితీసింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. అనంతరం, ఆయన స్థానంలో సీనియర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ మోదీ సర్కారు నిర్ణయం తీసుకుంది.

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తన రాజీనామాను సమర్పించారు. ప్రధానమంత్రి సలహా మేరకు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి తక్షణమే ఆమోదించారు. నూతన విద్యాశాఖ మంత్రిగా నియమితులైన 64 ఏళ్ల ప్రహ్లాద్ జోషి, కర్ణాటకలోని ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2004 నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా (2019-2024) సమర్థంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఆహార (ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన), పునరుత్పాదక ఇంధన (పీఎం సూర్య ఘర్ యోజన) శాఖల మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కర్ణాటకలో మధ్యాహ్న భోజన పథకాలతో ఆయనకు గతంలో అనుబంధం ఉంది. ఈ నియామక ప్రకటన వెలువడే సమయానికి ప్రహ్లాద్ జోషి తన నియోజకవర్గంలో పర్యటనలో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆయన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని, హుబ్లీ నుంచి రాత్రి 7:30 గంటల విమానంలో ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ పదవీకాలంలో నూతన జాతీయ విద్యా విధానం (NEP 2020) అమలుతో పాటు అనేక సంస్కరణలు జరిగాయని ప్రశంసించారు.

# నంద్యాల మార్కెట్ యార్డు పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష

**నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణకు నంద్యాలలో 'మహాసత్యాగ్రహం'.. హోరెత్తిన ఐక్య పోరాటం -రైతుల భూముల్లో రాజకీయాలా నంద్యాలలో భగ్గుమన్న ప్రజా సంఘాలు**

**నంద్యాల మార్కెట్ యార్డ్ కాపాడుకుందాం: రైతన్నల పోరుబాట! -రాజకీయ ఆకలికి రైతుల భూములు బలికావాల్సిందేనా**

**-- అఖిలపక్ష ఐక్యవేదిక నిలదీత! -ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుంది: అఖిలపక్ష ఐక్యవేదిక**

**హామీలు ఏమయ్యాయి.. -టీడీపీ ఎన్నికల వాగ్దానాలను గుర్తు చేసిన బొజ్జా దశరథ రామిరెడ్డి**

**నంద్యాల జూలై 25( రిపబ్లిక్ న్యూస్) :**
అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నంద్యాల మార్కెట్ యార్డు వద్ద నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణ మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.




ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు సత్యాగ్రహ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డు రైతులకు అత్యంత కీలకమైన ఆస్తి అని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి, బ్యాంకుల నుండి పంట రుణాలు పొందడానికి, సరైన ధర వచ్చే వరకు ఉత్పత్తులను భద్రపరచడానికి మార్కెట్ యార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మార్కెట్ యార్డుల ద్వారా వసూలయ్యే సెస్సుతో పంట పొలాలకు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సి ఉండగా, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం దెబ్బతింటే ఆహార ఉత్పత్తి తగ్గిపోతుందని, దాని ప్రభావం చివరకు ప్రజలందరిపై పడుతుందని హెచ్చరించారు. అందువల్ల వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తరలించి పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అలాగే రాయలసీమకు అన్యాయం జరిగితే పోరాడతామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు.

ప్రజల ఆస్తులను రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని పేర్కొంటూ, రైతుల కోసం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డును రైతుల కోసమే పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని వెంటనే తరలించాలని ప్రభుత్వాన్ని దశరథరామిరెడ్డి కోరారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల మార్కెట్ యార్డులో రైతులకు చెందిన రెండు ఎకరాల భూమిని రాజకీయ పార్టీ కార్యాలయానికి కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రైతుల ఆస్తులను రాజకీయ అవసరాలకు కాకుండా రైతు సంక్షేమానికి వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే తరలించి పరిశోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, నంద్యాల మార్కెట్ యార్డు రైతుల హక్కు అని, దానిని రైతుల కోసమే ఆధునికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్ యార్డులో ఆధునిక గిడ్డంగులు, పంట నిల్వ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, శిక్షణా కేంద్రాలు, డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సమస్య కేవలం నంద్యాల మార్కెట్ యార్డు భూమికి మాత్రమే పరిమితం కాదని, ప్రజా ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించే ధోరణికి ఇది నిదర్శనమని విమర్శించారు. రైతుల భూములను ఏ రాజకీయ పార్టీ కార్యాలయానికీ కేటాయించకూడదని, అవసరమైతే రాజకీయ పార్టీలు తమ సొంత స్థలాల్లో కార్యాలయాలు నిర్మించుకోవాలని సూచించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయాభివృద్ధి, పరిశోధన కేంద్రాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని, రైతులు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడితే ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకునే పరిస్థితి ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రజలంతా కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ ఉద్యమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, రైతుల హక్కులు, ప్రజా ఆస్తుల పరిరక్షణ మరియు వ్యవసాయ భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమమని నిర్వాహకులు స్పష్టం చేశారు. రైతు దేశానికి వెన్నెముక అని, వ్యవసాయానికి సంబంధించిన ప్రజా ఆస్తులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.

ఈ మహాసత్యాగ్రహ దీక్షలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవరెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక కన్వీనర్ అరుణ్, నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకులు రాంబాబు, న్యాయవాది శంకరయ్య, నాయకులు ఏజెస్ హుస్సేన్, క్రిష్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు సిపిఐ సంఘం నాయకులు సోమన్న, నరశింహులు, సిపిఎం నాయకులు నాగరాజు, కే.సీ. కెనాల్ పరిరక్షణ కమిటీ నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎం.సీ. కొండారెడ్డి, ఆల్ మదాద్ ఫౌండేషన్ నాయకులు ఆకుమల్ల రహీం, నాయకులు ఖాజా మొహద్దీన్, కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, నంది రైతు సమాఖ్య నాయకులు మధుసూధన్ రెడ్డి తదితర రైతు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**బండి ఆత్మకూరు, జూలై 25, (రిపబ్లిక్ న్యూస్ ):-** బండి ఆత్మకూరు మండలం, ఏ.కోడూరు గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. దాతల సహకారంతో నిర్మించనున్న నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు శనివారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న భూమి పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని దానంగా ఇచ్చిన యాతం మురళీశ్వర్ రెడ్డి, యాతం శివ శంకర్ రెడ్డి, నొస్సం సుబ్రహ్మణ్యం రెడ్డి, అల్లు రెడ్డి, మంగలి బాలుడు, రామసంజన్నతో పాటు మరికొందరు దాతలను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, శ్రీసీతారాముల ఆలయ నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాతం కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, సీతారామయ్య మోహన్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ద్వారం శ్రీనివాస్ రెడ్డి, దేరెడ్డి శివ శంకర్ రెడ్డి, శ్రీనివాసులు, వైవి శ్రీకాంత్ రెడ్డి,బిజ్జం గరటారెడ్డి, చౌటపల్లి ప్రసాదు, వల్లంపాటి ప్రసాదు ,పూజారి జి.కార్తికేయ, దాతలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీహెచ్‌సీలో అరుదైన శస్త్రచికిత్స

**ఒవేరియన్ గడ్డ తొలగింపు.. మహిళకు పునర్జన్మ**

**పామిడి, జూలై 25:( రిపబ్లిక్ న్యూస్ )**
పామిడి ప్రభుత్వ ఆస్పత్రి (సీహెచ్‌సీ)లో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కడప జిల్లా మురుగపల్లికి చెందిన సుదీప అనే మహిళ కొంతకాలంగా ఒవేరియన్ గడ్డతో తీవ్ర ఇబ్బందులు పడుతూ పలు ఆస్పత్రులను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.



ఈ క్రమంలో పామిడి సీహెచ్‌సీకి వచ్చిన ఆమెను వైద్యులు పరీక్షించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. వైద్యులు కమలాదర్, రాఘవేంద్రరెడ్డి, మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ఆపరేషన్ నిర్వహించి ఒవేరియన్ గడ్డను విజయవంతంగా తొలగించారు.

శస్త్రచికిత్స అనంతరం సుదీప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పామిడి సీహెచ్‌సీలో ఇలాంటి అరుదైన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల స్థానికులు వైద్య బృందాన్ని అభినందించారు. అత్యాధునిక వైద్య సేవలను అందించడంలో సీహెచ్‌సీ ముందంజలో ఉందని పేర్కొన్నారు.

## ఏఐ సాంకేతికతతో దేశానికి సేవలు అందించాలి.

**శాంతిరాం ఫార్మసీలోఘనంగా ఫార్మసీ గ్రాడ్యుయేషన్ డే. - సమవర్తన వేడుకలో పట్టాలు పంపిణీ.**

**పాణ్యం, ప్రతినిధి జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్).**
స్థానిక మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో శనివారం సమవర్తన 2026 పట్టాభిషేక వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఫార్మ్.డి కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు జేఎన్టీయూఏ తరఫున పట్టాలు, తాత్కాలిక డిగ్రీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.




ఈ కార్యక్రమానికి ఆర్‌జీఎం విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ డి.వి. అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పట్టాభిషేక వేడుకను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. మధుసూదన చెట్టి కళాశాల వార్షిక నివేదికను సమర్పించి పట్టభద్రులను అభినందించారు.

విశిష్ట అతిథులుగా చెన్నై డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. హరి కృష్ణన్, హైదరాబాద్ జేఎస్ఎల్ హెల్త్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫార్ములేషన్ ఆర్ అండ్ డి డివిజన్ డైరెక్టర్ ఎల్.ఎ. రామ ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టభద్రులు తమ విద్యను సమాజ సేవకు అంకితం చేస్తూ దేశ ఆరోగ్య రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఔషధ పరిశోధన, డ్రగ్ డిస్కవరీ, ఫార్ములేషన్ అభివృద్ధి, క్లినికల్ డేటా విశ్లేషణ, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రపంచ స్థాయి ఫార్మసీ నిపుణులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. బి.ఫార్మసీ 202226 బ్యాచ్ టాపర్‌గా నిలిచిన వై. వేదాంత్‌కు రూ.25,000 లు, బి.ఫార్మసీ విద్యార్థి ఎం. పవన్ నాయక్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచినందుకు రూ. 5 వేలు నగదు బహుమతి అందజేశారు.

అదేవిధంగా యూనివర్సిటీ టాపర్లు, ఉత్తమ ఇంటర్న్, ఉత్తమ ప్రాజెక్ట్, ఉత్తమ పరిశోధకుడు, ఉత్తమ పూర్వ విద్యార్థి , ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేయడంతో పాటు GPAT, NIPER JEE, AP PGECET వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విభాగాధిపతులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సమవర్తన వేడుకను విజయవంతం చేశారు.

## ఘనంగా నదీమ్ అహ్మద్ గారి జన్మదిన వేడుకలు

**అనంతపురం ప్రతినిధి, జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు, అనంతపురం అర్బన్ మాజీ సమన్వయకర్త నదీమ్ అహ్మద్ గారి జన్మదిన వేడుకలు నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో, అరవింద్ నగర్ లో గల వృద్ధాశ్రమంలో నదీమ్ అహ్మద్ టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న దివ్యాంగుల సమక్షంలో నదీమ్ అహ్మద్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలోని బలహీన వర్గాల పట్ల సేవా దృక్పథంతో జన్మదినాన్ని జరుపుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడారు.



**ఉన్నత పదవులతో ప్రజాసేవలో ముందుకు సాగాలి**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం అర్బన్ సమన్వయకర్తగా నదీమ్ అహ్మద్ పనిచేసిన కాలంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడిందని, ఆయన నియమించిన అనేక మంది నాయకులు గత మున్సిపల్ ఎన్నికల్లో విజయాలు సాధించి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు.అలాగే, 2029 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఏర్పడబోయే ప్రజా ప్రభుత్వంలో నదీమ్ అహ్మద్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ నాయకులు గోపినాథ్ యాదవ్, బీసీ సంఘం విద్యార్థి నాయకులు కేశవ్ గౌడ్, కమ్మూరు నిజాముద్దీన్, ముహెబ్, మహబూబ్ భాషా,ఐబీ ఖాన్, చాంద్, యూనస్, ఉమా శంకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధితో పచ్చదనం.. హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు శ్రీకారం

## ఉద్యాన పంటలతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం - యంగన్నపల్లిలో మొక్కలు నాటిన ఎంపీడీఓ ప్రభాకర్

**గుత్తి, జూలై 25:( రిపబ్లిక్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు పర్యావరణ పరిరక్షణ, రైతుల ఆదాయ వృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)లో భాగంగా గుత్తి మండలంలోని యంగన్నపల్లి గ్రామంలో శనివారం హార్టికల్చర్ ప్లాంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కేవలం గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడానికే పరిమితం కాకుండా, ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలిక



ఆదాయ వనరులను సృష్టించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సాగునీటి వసతి ఉన్న రైతుల పొలాల్లో ఉద్యాన మొక్కలను నాటించడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని, అదే సమయంలో గ్రామాల్లో పచ్చదనం మరింత విస్తరిస్తుందని తెలిపారు. ఉద్యానవనాల అభివృద్ధి వల్ల పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగుపై ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఈసీ ప్రభాకర్, మల్లికార్జునతో, గిరిజమ్మ, మాజీ సర్పంచ్ భరత్, ఫీల్డ్ అసిస్టెంట్ రావి నరేష్, పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.

# బీసీల అభ్యున్నతి, విద్యార్థుల హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

## కర్నూలులో ఓబీసీ కాంగ్రెస్ సమీక్ష సమావేశం -విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై తీర్మానాలు -విద్యార్థుల సంఘీభావ ర్యాలీ నిర్వహణ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 25)**

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, విద్యార్థుల సంక్షేమం మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ సొంటి నాగరాజు పేర్కొన్నారు. కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల ఓబీసీ కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డీవీ సాంబశివుడు ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షుడు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు.

సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సొంటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పారదర్శకంగా అమలు చేయడం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, సంక్షేమ పథకాలకు తగిన నిధులు కేటాయించడం వంటి అంశాలపై పలు కీలక తీర్మానాలు చేసినట్లు చెప్పారు.




కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ స్కూల్స్, బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై సమావేశంలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. వసతి సౌకర్యాల కొరత, నాణ్యమైన ఆహారం లేకపోవడం, తాగునీటి సమస్యలు, పరిశుభ్రత లోపాలు, సిబ్బంది కొరత, విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం వంటి అంశాలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం "విద్యార్థుల గళం దేశ గళం" నినాదంతో విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులపై జరుగుతున్న దాడులను ఖండించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం దేశ భవిష్యత్తును అణచివేయడమేనన్నారు. విద్యార్థుల హక్కులు, యువత ఆకాంక్షలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. విద్యార్థుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని, విద్యార్థులపై జరిగిన ఘటనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓబీసీ జిల్లా చైర్మన్ డీవీ సాంబశివుడు మాట్లాడుతూ బీసీలకు తగిన రాజకీయ, సామాజిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ ఓబీసీల్లో రాజకీయ చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యాలయం ఎదుట బాణాసంచా పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, సీనియర్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న, ఎం. ఖాసిం వలి, అనంతరత్నం మాదిగ, సయ్యద్ ఖాద్రి బాషా, బి. బతుకన్న, ఎన్.సి. బజారన్న, వై. మారుతీరావు, ఏ. సూర్యప్రకాశ్ రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల పై ప్రత్యేక దృష్టి సారించాలి

## నూతన రెవెన్యూ మాడ్యూల్ పై అవగాహన కలిగి ఉండాలి

## సెన్సస్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో పాటు రెవెన్యూ సేవలను కూడా ప్రాధాన్యత గా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా






**నంద్యాల బ్యూరో, జూలై 25 (రిపబ్లిక్ న్యూస్):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ఫేస్ - 1 ను విజయ వంతంగా పూర్తి చేశారని, అదే స్ఫూర్తి తో ప్రణాళిక ప్రకారం రెవెన్యూ సేవల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మానవ అభివృద్ధి కేంద్రంలో వందే మాతరం సమావేశం మందిరం నందు జాయింట్ కలెక్టర్ శ్రీ సూరజ్ ధనంజయ్, డి ఆర్ ఓ రాము నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఎ డి రామ్ తో కలిసి 22-ఎ, పట్టాదారు పాస్ పుస్తకంలు, రీ సర్వే వంటి రెవెన్యూ అంశాలపై నంద్యాల, ఆత్మకూరు,డోన్, బనగానపల్లి ఆర్ డి ఓ లు విశ్వనాథ్, వెంకటశివ, కె.పి. నరసింహులు, నరేంద్రనాథ్ రెడ్డి అన్ని మండలాల తాసిల్దార్లు తో కలిసి వెబ్‌ల్యాండ్ రికార్డుల నిర్వహణ, రీ-సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, 22 ఎ, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, మ్యూటేషన్లు, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డులు, ఏపీ సేవా, మీ సేవా అంశాలపై జిల్లా కలెక్టర్ రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ఫేస్ -1ను విజయ వంతంగా పూర్తి చేశారని, అదే స్ఫూర్తి తో ప్రణాళిక ప్రకారం రెవెన్యూ సేవల పై ప్రత్యేక దృష్టి సారించాలని, డివిజన్ వారిగా సమీక్షించారు. రెవెన్యూ శాఖలో అమలవుతున్న నూతన మాడ్యూళ్లు, రీ-సర్వే, పట్టాదారు పాస్‌పుస్తకాల వ్యవస్థ, బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల నిర్వహణపై అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో 22-ఎ కింద ఉన్న భూముల సమస్యలను చట్టపరమైన నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, వివాదాస్పద భూములు, కోర్టు పరిధిలో ఉన్న భూములు తదితర అంశాలపై సమగ్ర పరిశీలన చేసి, అర్హత ఉన్న భూములను మాత్రమే 22-ఎ జాబితాలో కొనసాగించాలని సూచించారు. అనవసరంగా 22-ఎ జాబితాలో చేరిన భూములపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోపరిష్కరించాలన్నారు. ప్రజలకు భూ సంబంధిత సేవలను సకాలంలో అందించేందుకు పట్టాదారు పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పాస్ పుస్తకాల జారీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. వెబ్‌ల్యాండ్ రికార్డులు, మీ భూమి పోర్టల్‌లోని వివరాలు కచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. రెవెన్యూ శాఖ కు సంబంధించిన భూ రికార్డులు, సర్వ్ మ్యాప్ లు, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి రికార్డుల డిజిటలైజేషన్ ప్రాధాన్యత గా తీసుకోవాలన్నారు. ఏపీ సేవా, మీ సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ ధ్రువపత్రాల సేవల పై దృష్టి సారించాలన్నారు. ఆర్ ఓ ఆర్ సేవలపై (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) ప్రజల్లో సానుకూల అవగాహన కల్పించేలా చూడాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ఫేజ్ -4, 5 ప్రక్రియను మండల వారీగా పురోగతిని సమీక్షిస్తూ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వే అధికారులు, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారించి - ప్రాణాలు కాపాడుకుందాం

## ప్రమాద రహిత వారోత్సవాల్లో డిఎం రమణయ్య

**శ్రీ సత్య సాయి/ కదిరి, జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):**

ఆర్టీసీ డ్రైవర్ సోదరులు మానవ తప్పిదాల ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించి ప్రాణాలను కాపాడాలని కదిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్య కోరారు. శనివారం కదిరి డిపో ఎం ఎఫ్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించారు.

**డ్రైవర్ సోదరులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిపో మేనేజర్ రమణయ్య మాట్లాడుతూ మానవ చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు



పోతున్నాయని, వీటితో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు వీధిన పడుతున్నాయి అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ సోదరులు అప్రమత్తంతో బస్సులు నడిపి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ప్రమాద రహిత వారోత్సవాలు నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు జరుగుతాయి అన్నారు. కార్యక్రమాల్లో డ్రైవర్ సోదరులు పాల్గొని అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రమణయ్య తో పాటు ఏఎస్ఐ రామలింగేశ్వర, ఎంఎఫ్ రామకృష్ణ, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్, డిపో డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సయ్యద్ బాబా ఫరీద్ స్వామి జయంతి వేడుకలు

## -రక్తదానం చేసిన 100 మంది యువకులు

**ఎమ్మిగనూరు, జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**



ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి సబ్‌స్టేషన్ సమీపంలో వెలసిన హజ్రత్ సయ్యద్ బాబా ఫరీద్ స్వామి దర్గాలో శనివారం జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతులు సయ్యద్ నూర్ బాబా సాహెబ్, సయ్యద్ ఖాదర్ బాబా సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. జయంతిని పురస్కరించుకుని కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దర్గా ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించగా సుమారు 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను పీఠాధిపతులు, సొసైటీ సభ్యులు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం దర్గా పీఠాధిపతులు, సొసైటీ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ నూర్ బాబా సాహెబ్ మాట్లాడుతూ, సయ్యద్ బాబా ఫరీద్ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. స్వామివారి బోధనలు, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సలీమ్, సాదిక్ అలీ, యూసుఫ్, యాసిన్, సాదిక్, ఐయూబ్, లక్ష్మన్న, అన్వర్, ల్యాబ్ టెక్నీషియన్ దొరబాబు, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై నారా లోకేష్ రాజీనామా చేయాలి

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్

**కల్లూరు ప్రతినిధి, జులై 25(రిపబ్లిక్ న్యూస్)**



ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ వేదికగా కేంద్ర విద్యాశాఖ విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ, నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్న వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి , ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో కూడా అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కర్నూలు వెంకటరమణ కాలనీలో లాస్య మంజునాథ్ క్లాతింగ్ ఎగ్జిబిషన్

**కర్నూలు ప్రతినిధి, జులై 25(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు వెంకటరమణ కాలనీ ఏపీ టూరిజం వెనకాల ఫంక్షన్ హాల్ లో లాస్య మంజునాథ్ క్లాతింగ్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన,కర్నూలులో నిర్వహిస్తున్న తన క్లాతింగ్ బ్రాండ్ "ది కో-ఆర్డ్ సెట్ స్టూడియో" ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తోందని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ లాస్య మంజునాథ్ తెలిపారు. కర్నూలు ప్రజల నుంచి వచ్చిన భారీ స్పందనతోనే ఇక్కడ ఎగ్జిబిషన్ నిర్వహించామని చెప్పారు. హరిత కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న ఈ ఎగ్జిబిషన్‌లో కో-ఆర్డ్ సెట్స్, కుర్తీలు, ఫ్రాక్స్, కిడ్స్ వేర్, ప్లస్ సైజ్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ శనివారం, ఆదివారం రెండు రోజులు మాత్రమే కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

## నిర్వాహకుడు మధు సుధన్ రెడ్డి

## మీడియా ప్రేరణతో ప్లాస్టిక్ రహిత అనంతపురం ర్యాలీ



**అనంతపురం సంక్షేమం, జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):**

సమాజంలో ప్లాస్టిక్ నిర్మూలనపై మరింత అవగాహన కల్పించాలన్న సంకల్పంతో, మీడియా మిత్రుల ప్రేరణ, ప్రోత్సాహం, సంపూర్ణ సహకారంతో మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ రహిత అనంతపురం" అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

**మార్పు కోసం ప్రతి అడుగులో అండగా మీడియా మిత్రులే:** ఈ సందర్భంగా నిర్వాహకుడు మధు సుధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించాలనే ఆలోచనకు అసలు ప్రేరణ మీడియా మిత్రులే. సమాజంలో మంచి మార్పు కోసం ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి అడుగులో అండగా నిలిచారు. ఈ విజయం పూర్తిగా మీడియా మిత్రులదే అని అన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషా రాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణమే కాదు, గర్భిణీలు, చిన్నపిల్లలు, భవిష్యత్ తరాల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచే ప్రారంభించాలని సూచించారు.

**ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలి :** ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ గరుగూ బాలాజీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక ఉద్యమం కాదని, అది మన జీవన విధానంలో భాగం కావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్లాస్టిక్ వ్యతిరేక పోరాటం చేస్తున్న అనిల్ కూడా ర్యాలీలో పాల్గొని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా ప్రతినిధుల సేవలను పలువురు అభినందించారు. సమాజ హితం కోసం మీడియా పోషిస్తున్న పాత్ర ఆదర్శనీయమని కొనియాడారు.

# అక్రమ వసూళ్లు చేస్తున్న సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ధర్నా

**ఎమ్మిగనూరు, జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల గ్రామ రైతుల నుంచి భూమి సర్వే పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ సర్వేయర్ రంజిత్ కుమార్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. సత్యన్న డిమాండ్ చేశారు.
అఖిల భారత రైతు కూలి సంఘం నియోజకవర్గ కార్యదర్శి కేసీ జబ్బర్ అధ్యక్షతన శనివారం ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఎం. సత్యన్న మాట్లాడుతూ, కలుగొట్ల




గ్రామంలో భూముల సర్వే పేరుతో రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ సర్వేయర్ రంజిత్ కుమార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు భూముల హద్దులు చూపించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.
వీఆర్ఏ యుగంధర్, తలారి వెంకట్రాముడు కుమారుడు ద్వారా గ్రామంలో భూముల సర్వేలో అవకతవకలు జరిగాయని, రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. రీ-సర్వే సమయంలో జాయింట్ ఎల్పీఎం నంబర్ల తొలగింపులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.
జాయింట్ ఎల్పీఎం నంబర్ల కారణంగా రైతులు బ్యాంకు రుణాలు, పంట బీమా, ఎన్టీఆర్ భరోసా వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జాయింట్ ఎల్పీఎం నంబర్లను తొలగించి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నందవరం ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలి

## మాల మహానాడు జిల్లా కన్వీనర్ గడ్డం ఉసేని డిమాండ్





**ఎమ్మిగనూరు , జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
నందవరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని బహుజన సమైక్య సమితి (బీఎస్ఎస్) అనుబంధ సంఘం మాల మహానాడు జిల్లా కన్వీనర్ గడ్డం ఉసేని ఆవేదన వ్యక్తం చేశారు.నందవరం మండల కేంద్రానికి సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, బ్యాంకులు తదితర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలందరూ ఇదే ప్రధాన రహదారిని వినియోగిస్తున్నారని చెప్పారు.అదేవిధంగా ఎమ్మిగనూరునాగులదిన్నెబజా ప్రాంతాలను అనుసంధానించే ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే భారీ గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు ప్రయాణిస్తున్నారని అన్నారు.మండల కేంద్రంలోనే రహదారుల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని గడ్డం ఉసేని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు, రోడ్లుభవనాల (ఆర్&బీ) శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నందవరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూలచింత గ్రామానికి చెందిన నీలన్న, హనుమంతు, నవీన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలవలన ఓర్పు, సహనం పెరుగుతాయి

## - సీనియర్ అడ్వకేట్ సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ జులై 25 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ పట్టణంలో ఆళ్లగడ్డ ఆర్.ఆర్ అకాడమీ నంద్యాల (కర్నూల్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ) సబ్ సెంటర్ జట్ల మధ్య 50 - 50 ( వన్డే మ్యాచ్) ఆర్ ఆర్ అకాడమీ వారు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ అడ్వకేట్ బి సుబ్బారెడ్డి గారు మరియు నంద్యాల పాలిటెక్నికల్ కళాశాల హెచ్ ఓ డి రాజేష్ గారు విచ్చేశారు.
ఈ సందర్భంగా అడ్వకేట్ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన గెలుపు ఓటములతో పాటు.
విజయాన్ని సాధించేంతవరకు ఓర్పు సహనము లక్షణాలను ఏ క్రీడాకారుడైతే అలవర్చుకుంటాడో తప్పనిసరిగా ఆ క్రీడాకారుడు ఉన్నత స్థాయిలో ఉంటాడు అని దాని కొరకు ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలపోటములు సమానంగా స్వీకరిస్తూ మీ ఉజ్వల



భవిష్యత్తుపై సాధన కొనసాగించినట్లయితే తప్పక విజయాన్ని , అనుకున్న లక్ష్యాలను ఆశయాలనుసాధిస్తారు. అని సుబ్బారెడ్డి క్రీడాకారులకు తెలియజేశారు. పాలిటెక్నికల్ కాలేజ్ హెచ్ ఓ డి రాజేష్ గారు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన ప్రస్తుత నేటి కాలంలో విద్య మరియు ఉద్యోగ అవకాశాలలో రాష్ట్ర ప్రభుత్వం 3% శాతం రిజర్వేషన్ కల్పించినదై దీనిని



సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకుంటే మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. కోచ్ సుబ్బారాయుడు మాట్లాడుతూ శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఆళ్లగడ్డ నుండి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేంతవరకు ఆళ్లగడ్డను వివిధ క్రీడల కు శిక్షణ ఇచ్చేటువంటి కేంద్రంగా నెలకొల్పడమే ప్రథమ లక్ష్యం అని కోచ్ సుబ్బారాయుడు అన్నారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్ సుబ్బారెడ్డి, హెచ్ ఓ డి రాజేష్, కోచ్ సుబ్బారాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో

# ఆరవ విడత ప్రతిష్టాత్మకంగా " మొబైల్ రికవరీ మేళా "

**నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆరవ విడత 594 సెల్ ఫోన్ లను రికవరీ చేసి భాదితులకు అందజేత 1,06,92,590/-**

**నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 4189 మొబైల్ లనురికవరీ చేయడం జరిగినది. మొత్తం వాటి విలువ 7,95,87,519/- రూపాయలు**

**మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు**





**నంద్యాల క్రైం, జూలై 25, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆద్వర్యంలో నేడు మొబైల్ రికవరీచేయడం జరిగింది. ఈ మొబైల్ లను వివిధ రాష్ట్రలనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి 594 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి బాదితులకు అప్పగించడమైనది.వీటి విలువ సుమారు 1,06,92,590/-రూపాయలు ఉంది. ఇందు కొరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 594 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శనివారం బాధితులకు అందజేశారు. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం బృందం ముందు రోజే సెల్ ఫోన్ల ను అందజేసేందుకు బాధితులకు సమాచారం అందించి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంకు పిలిపించి బాధితులకు పోగొట్టుకొన్న సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ, వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం, బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగినది. నంద్యాల ప్రజల సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టుకున్నా వ్యక్తి మిస్సింగ్ మొబైల్స్ కి సంబందిచిన వివరాలు సిఈఐఆర్ ప్రభుత్వ పోర్టల్ నందు నమోదు చేసి కంప్లయింట్ చెయ్యవలెను లేదా ఈ మొబైల్ నెంబర్ కు 9121101107 వాట్సాప్ ద్వార హాయ్ అని మెసేజ్ చేయాలి. మీకు ఒక సిఈఐఆర్ అనే పోర్టల్ కి సంబందించిన ఒక లింక్ వస్తుంది. ఆ లింక్ ని క్లిక్ చేసి మీ వివరాలను నమోదు చేసిన యెడల పోలీస్ వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఎస్పీ సుస్మిత, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఖాదర్ భాషా, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో మంత్రాలయం టాప్

## జిల్లాలోనే 92.63 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన పూర్తి

**మంత్రాలయం, జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
మంత్రాలయం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సార్ 2026) కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. జూలై 24 నాటి నివేదిక ప్రకారం, జిల్లాలోనే అత్యధికంగా 92.63 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన పూర్తి చేసి మంత్రాలయం నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచింది.



నియోజకవర్గంలో మొత్తం 2,12,841 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 1,97,152 ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన పూర్తి చేశారు. మిగిలిన ఫారాల పరిశీలనను కూడా అధికారులు వేగంగా కొనసాగిస్తున్నారు.ఓటర్ల జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలోనే అత్యధిక పురోగతి సాధించడం మంత్రాలయం నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# జోగిపేట బి బాలుర వసతి గృహంలో నోట్ బుక్స్ ప్లేట్స్ గ్లాసులు అందజేసిన వసతి గృహం సంక్షేమ అధికారి ఏ మహేశ్వర్





**అందోల్ నియోజకవర్గం జులై 25( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** అందోల్ మండలం జోగిపేట పట్టణంలో గల బాలుర బి వసతి గృహంలో విద్యార్థులకు నోట్ బుక్స్ ప్లేట్స్ గ్లాసులు అందజేసిన సందర్భంగా వసతి గృహం సంక్షేమ అధికారి ఏ మహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారంభోజనం ప్రతిదీ విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కటి దగ్గరుండి మేము మా స్టాప్ అన్ని విదాల ముందుండి వసతి గృహాల్లో విద్యార్థుల చూసుకోవడం జరుగుతుంది కనుక విద్యార్థులు సంఖ్య కూడా పెరుగుతుందని దీనికి అంతటికి హాస్టల్ వసతి గృహం సంక్షేమ అధికారి వసతి గృహంలో ఉన్న స్టాప్ విద్యార్థులతో మంచి కలయికతో ఉండడమే నిదర్శనం వివరిస్తూ ఈరోజు మా వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు నోట్ బుక్స్ ప్లేట్స్ గ్లాసులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## 17వ వార్డులో కుటుంబ సభ్యుల వివరాల ఆన్లైన్ నమోదు చేయించిన జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ( చిట్టిబాబు )

**ఆందోల్ ప్రతినిధి జులై 25 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
జోగిపేటలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా 17వ వార్డుకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలను బీఎల్ఓలు పుష్పలత, శివకుమార్‌కు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అందజేశారు. కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయించి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ 17వ వార్డులోని కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా



నమోదు చేయించి, ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్ఓలు పుష్పలత, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చిమొక్కల రాజ్యం..సీజనల్ వ్యాధుల భయం

**అందోల్ ప్రతినిధి జులై 25 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో పలు ఖాళీ స్థలాల్లో వర్షాల కారణంగా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయని స్థానికులు తెలిపారు. దీనివల్ల దోమల బెడద పెరిగే అవకాశం ఉందని, పరిశు భ్రత విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు



రాకుండా ముందస్తు చర్యగా కాలనీల్లో పిచ్చిమొక్కల నివారణకు మందు పిచికారీ చేయించాలని, మోరీ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులు స్పందించి, వార్డులో పర్యటించి సమస్యను పరిశీలించి తగిన పారిశుద్ధ్య చర్యలు చేపడితే బాగుంటుందని కాలనీ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ తరపున త్వరితగతిన స్పందించి పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# జివో 396 రద్దు చేయాలి దస్తావేజుల సంఘం రిలే దీక్షలకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు.

**రైల్వే కోడూరు జూలై 25 రిపబ్లిక్ న్యూస్.**
ప్రయివేటు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపై ముఖ్యమంత్రి ఇచ్చిన వివరణ సరికాదని, జివో 396 వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్,డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి జిల్లా పుల్లంపేట సబ్ రిజిస్టర్ ఎదురుగా దస్తావేదన సంఘం చేస్తున్న రిలే దీక్షలకు, సిఐటియు నాయకులు పాల్గొని




సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో పి3 పేరుతో ప్రైవేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి ఇచ్చిన జీవో 396 ప్రయివేటు ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేశారు. అనేక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నా యని, అందుకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీసులు కొనసాగించడానికి బదులు ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటినే తగలబెట్టే వైఖరి సరైంది కాదని తెలిపారు. రిజిస్ట్రార్ ఆఫీసులను ఆధునీకరించడం అవసరమేనని, ఆ పేరుతో ప్రయివేటు వ్యక్తులకిస్తే అవినీతి, అక్రమాలు మరింతగా పెరుగుతాయని తెలిపారు. ఆధార్, పాస్‌పోర్టు సేవలతో రిజిస్ట్రేషన్లను పోల్చడం సరికాదన్నారు. ఆధార్ ఒక గుర్తింపు పత్రం, పాస్‌పోర్టు విదేశీ ప్రయాణానికి అనుమతి పత్రం అని విదేశాంగ శాఖ ఇటీవల పేర్కొందని, కానీ రిజిస్ట్రేషన్ కోట్ల రూపాయల స్థిరాస్తికి సంబంధించినదని తెలిపారు. ఇతర సేవలు కూడా కీలకమైనవేనని పాస్‌పోర్టు గడువు పదేళ్ళు కాగా, ఆధార్ కూడా ఆయా సందర్భాల్లో మార్చవలసి ఉంటుందని కానీ రిజిస్ట్రేషన్ పత్రాలు స్థిరంగా ఉంటాయని వివరించారు. కనుక వాటిని సరిపోల్చడం తగదని తెలిపారు.రాష్ట్రంలో భూ వివాదాలు పెద్ద సంఖ్యలో ఉండడమే గాక కొత్త రూపాల్లో ముందుకొస్తున్నాయని, 22 బ - అంటే చుక్కల భూముల పేరుతో అనేక చిక్కులు, అదేవిధంగా గతంలో డి పట్టా భూములను ఫ్రీ హోల్డ్ చేయడం, అడ్డగోలు మ్యుటేషన్లు వంటి సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రయివేటు కిస్తే ఇలాంటి ఘటనలు ఇంకా పెరుగుతాయి అన్నారు. ప్రైవేటు అంటేనే లాభాపేక్ష, అలాగే అదుపు ఆజ్ఞలకు లోబడి నిబద్ధతగా వ్యవహరిస్తా రన్న నమ్మకం లేని పరిస్థితి అని తెలిపారు. భూములు అందునా పట్టణ భూముల విలువలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో కీలకమైన రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రైవేటు వారి చేతిలో పెట్టడం దారుణమని తెలిపారు. ఏ ప్రయోజనాలను ఆశించి ప్రైవేటీకరణ చేస్తున్నారని జీవో 396లో పేర్కొన్నారో ఆ పనులన్నీ ఇప్పుడు ఆధునిక సర్వర్ల వినియోగంతో అమలు జరుగుతున్నాయని, అయినా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి ప్రైవేటుతో సేవల వేగం పెరుగుతుందని చెప్పడం మోసపూరితమని విమర్శించారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు కూడా ఉపాధి కోల్పోతారని, రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల నాయకులు, ఎస్ శ్రీలక్ష్మి,కో కన్వీనర్ ఏ .రోజా, పివి రమణ, దస్తావేజుల సంఘ నాయకులు, జై సింహా స్వామి, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో వారాదయ్య కొండ

## వైభవంగా తొలి ఏకాదశి మహోత్సవాలు - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## ప్రత్యేక పూజలు, అఖండ దీపోత్సవం నిర్వహణ









**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూలై 25,(రిపబ్లిక్ న్యూస్):** అత్యంత వైభవంగా తొలి ఏకాదశి మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి వేడుకలకు శ్రీకారం చుడుతూ కొండపై దీపోత్సవాన్ని వెలిగించారు. అనంతరం వారాదయ్య ఆంజనేయస్వామికి వారాదయ్య కాపులు విశేష పూజలు నిర్వహించారు. నాగలకట్ట వద్ద పసుపు, కుంకుమార్చనలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో ప్రత్యేక అలంకరణ**

శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం కోనాపురం గ్రామ సమీపంలోని ప్రకృతి రమణీయమైన వారాదయ్య కొండపై వెలసిన శ్రీశ్రీశ్రీ వారాదయ్య ఆంజనేయస్వామివారి తొలి ఏకాదశి మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా, భక్తి పారవశ్య వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఏడాదిలో ఒకసారి నిర్వహించే ఈ విశిష్ట ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచే కొండంతా "జై శ్రీరామ్.. జై హనుమాన్.. వారాదయ్య స్వామికి జై" అనే నామస్మరణలతో మారుమోగిపోయింది.

ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి, స్వామివారి ముఖానికి వెండి కవచాన్ని తొడిగారు. ఆకుతోరణాలు, పుష్పహారాలు, వివిధ రకాల అలంకార సేవలతో స్వామివారిని దివ్యంగా తీర్చిదిద్దడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దివ్య దర్శనం కోసం భక్తులు వేచి ఉండి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ప్రతి ఏటా జరిగే తొలి ఏకాదశి మహోత్సవాలకు బెంగళూరు మహానగరానికి చెందిన స్వామి వారి కాపులు కుంటిమద్ది స్వర్గీయ పి. సంజీవయ్య, ఎస్. నారాయణమ్మ కుటుంబ సభ్యులు ఎస్ మంజునాథ్ , పి రమాదేవి, ఎం శారదా దేవి, ఏసీ కిరణ్ రాజ్, ఎం దివ్యశ్రీ, ఎం వాణిశ్రీ, బి సోమశేఖర్, – ఎస్ ఉదయకుమార్, కవిత. ఏ, భరత్ .యు, రూపేష్ .యు, లక్ష్మీ. యు, నవీన్ కుమార్ ,– ఎస్ శ్రీనివాసులు, జి నేత్రావతి, ఎస్ విష్ణు ప్రియ, ఎస్ షర్మిల ప్రియ, ఎస్ శ్రీ వరద సుబ్రమణ్య తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వీరితోపాటు సుమన్ టీవీ పాత్రికేయులు వన్నూరు స్వామి వారాదయ్య ఆంజనేయ స్వామి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సంప్రదాయాలను అనుసరిస్తూ తొలి విశేష పూజలు**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుటుంబ శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం, సంతానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, దిష్టి నివారణ, ఆధ్యాత్మిక ఉన్నతి కోసం భక్తులు ప్రత్యేక అర్చనలు చేయించుకుని తమ మొక్కులను స్వామివారి సన్నిధిలో సమర్పించారు. కొందరు భక్తులు సంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. వారాదయ్య స్వామివారి కాపులు ఈ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి సంప్రదాయాలను అనుసరిస్తూ తొలి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం వారాదయ్య నాగలకట్ట వద్ద పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతలకు పూజలు చేయడం వల్ల కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొంటాయని, సంతానాభివృద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా స్వామి వారి కాపులు వారి కుటుంబాలు, భక్తుల తోపాటు మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.



కనగానపల్లి గ్రామ వాస్తవ్యులు కీర్తి శేషులు నెట్టెం చిన్న వారాదప్ప, ఓబులమ్మ గారి కుమారులు నెట్టెం రామాంజనేయులు, నెట్టెం, అమరనాథ్, శ్రీ వారాదయ్య స్వామి వారికి వెండితో తయారు చేయించిన హృదయ కవచం (ఎద కవచం) రూ.1,75,000 (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయలు) తో తయారు చేయించి తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి సమర్పించడం జరిగింది.



**భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అఖండ దీపోత్సవం**

మహోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కొండపైకి వెళ్లే వారికి సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. ఉదయం ఏడు గంటల నుంచి అఖండ దీపోత్సవం (మేలు దీపం) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ అన్నదాన కార్యక్రమం సజావుగా సాగింది.అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తి గీతాలు, హనుమాన్ కీర్తనలు, భజనలు జరిగాయి.

**స్వామివారి కాపులు సంప్రదాయబద్ధంగా తొలి పూజలు**

ఈ సందర్భంగా వారాదయ్య ఆంజనేయస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు సుదర్శన స్వామి మాట్లాడుతూ తొలి ఏకాదశి మహోత్సవాలు ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారి అనుగ్రహం కోసం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. స్వామివారి కాపులు సంప్రదాయబద్ధంగా తొలి పూజలు నిర్వహించడం ఈ మహోత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. నాగలకట్ట వద్ద నిర్వహించే పసుపు, కుంకుమార్చనలకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని, భక్తుల కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో ప్రతి సంవత్సరం నిర్వహించే మహోత్సవాల్లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారని వివరించారు.



**వన్యప్రాణుల దాహం తీర్చడానికి నీటి తొట్లను ఏర్పాటు**

వారాదయ్య కొండ పైకి వచ్చే భక్తులకు సౌకర్యాల కోసం ఆలయ కమిటీ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా రేజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న వారాదయ్య ఆంజనేయస్వామి దేవాలయానికి కాలినడక భక్తులు వేల సంఖ్యలో దైవ దర్శనం కోసం వెళుతున్న సందర్భంలో కాలినడక భక్తులకు అసౌకర్యం కలుగుతుంది. ఈ సందర్భంగా కొండపైకి వెళ్లే దారిలో భక్తుల సౌకర్యార్థం కాలినడక బాటను సుందరీకరణంచేందుకు ఆలయ కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు.

అందులో భాగంగా వన్యప్రాణుల దాహం తీర్చడానికి నీటి తొట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు మంచి నీటి వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆదివారం మలి పూజలో భాగంగా శ్రీ ఆంజనేయస్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అర్చనలు, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమాలతో ఈ ఏడాది తొలి ఏకాదశి మహోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి.

---



# బాధిత కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం.

**రైల్వేకోడూరు జూలై 25 రిపబ్లిక్ న్యూస్.** విధి నిర్వహణలో రెండు చేతులు కోల్పోయిన మల్లిక కార్తీక్ కుటుంబానికి ఆసరాగా ఆయన సతీమణికి విద్యుత్ శాఖలో ఉద్యోగానికి సంబంధిత పత్రాలను అధికారులతో కలిసి ఆమెకు అందజేసిన రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి,చిట్వేల్ మండలం బకారాపురం కొత్తపల్లి సమీపంలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయిన మల్లిక కార్తీక్ సతీమణికి రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించింది.ఈ సందర్భంగా సంబంధిత నియామక ఉత్తర్వుల ప్రతిని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రమాదాల్లో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఈ ఉద్యోగం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



---

# శ్రీ వారాహి అమ్మవారి దీక్షను విరమించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి










**రైల్వే కోడూరు జూలై 25 రిపబ్లిక్ న్యూస్.**

శ్రీ వారాహి అమ్మవారి దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేదమంత్రాలు చదివి పూజారులు దీక్షను విరమింప చేసినట్లు గుంతకల్లు డిఆర్ యు సి సి సభ్యులు వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కన్వీనర్తల్లెం భరత్ కుమార్ రెడ్డి తెలిపారు, ఈ దీక్షను తిరుపతి జిల్లా చంద్రగిరి రాయలచెరువు వద్ద వేంచేసియున్న శ్రీ శక్తిపీఠంగా వెలసిన శ్రీ వారాహి మాత సన్నిధిలో తల్లెం భరత్ కుమార్ రెడ్డి తన శ్రీ వారాహి అమ్మవారి దీక్షను శనివారం ఘనంగా విరమించారు.గత 11 రోజులుగా నియమ నిష్ఠలతో శ్రీ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టిన ఆయన, శనివారం దీక్షను విరమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీ శక్తిపీఠం వద్ద భక్తుల కోలాహలం మధ్య 1008 ప్రత్యేక ద్రవ్యాలతో మహా పూర్ణాహుతి హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దీక్షా విరమణ చేయడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలోవాల్మీకి హంపి,ప్రకాష్ ,శ్రీను, మహేష్,మందల సాయి, రమణ, వెంకటసుబ్బయ్య, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

---

# పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి.







**రైల్వే కోడూరు జూలై 25 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వేకోడూరు నియోజకవర్గంలో 150 ఎకరాల్లో మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత కృషి చేస్తుందని రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు,అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు,రైతుకు ఆదాయం ప్రకృతికి రక్షణ మొక్కల పెంపకంతో బహుళ ప్రయోజనం ఉంటుందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు,జూలై 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వన్ డే స్పెషల్ ప్లాంటేషన్ క్యాంపెయిన్లో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం, పొందలూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఖమ్మం గంగమ్మ రైతు పొలంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, కడప కుడా చైర్మన్ ముక్కా



రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి భూమి పూజ నిర్వహించి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం అందించే లక్ష్యంతో ఈ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. కోడూరు నియోజకవర్గంలో మొత్తం 150 ఎకరాల్లో ప్లాంటేషన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతిని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూమొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం గంగమ్మ రైతుకు రెండున్నర ఎకరాల్లో ప్లాంటేషన్ మంజూరు చేయగా, మూడు సంవత్సరాల కాలంలో రూ.2.75 లక్షల లబ్ధి చేకూర నుందన్నారుఈ కార్యక్రమంలో కూటమి నేతలు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భజనతో అలరించిన రాయికల్ భజన మండలి





**రాయికల్ మండలం జులై,25( రిపబ్లిక్ న్యూస్)**
తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం ఆహ్వానం మేరకుజగిత్యాల జిల్లా రాయికల్ వీరాంజనేయ భజనమండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజన చేశారు రాయికల్ లో వీరాంజనేయ భజనమండలి గత నలభై ఏళ్లుగా భజనలు చేస్తూ తరిస్తున్న సంగతి విదితమే ఇట్టి భజన చేసే అదృష్టం కలగడం చాలా సంతోషంగా ఉందని మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్ తెలిపారు రాయికల్ హనుమాన్ మందిరంలో పూజ కార్యక్రమం నిర్వహించి రాయికల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ కటకం రవి కొబ్బరికాయ కొట్టి ప్రయాణం ప్రారంభం చేయగా సభ్యులు ఆనందం తో ప్రయాణం చేసి మధ్యాహ్నం 3 గంటల నుంచి భజన చేశారు ఈ కార్యక్రమంలోఏనుగు మల్లారెడ్డి, అందె శంకర్, శ్రీరాముల లక్ష్మీనారాయణ, జోగ గంగరాజం, వడ్లకొండ గంగాధర్, కల్లెడ ధర్మపురి, సదుల అశోక్, మల్యాల శ్రీహరి, సుతారి కిషన్, తన్నీర్ వంశీ, పిన్నంశెట్టి ఆదిత్యలు పాల్గొన్నారు

## బిజెపి ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నారాయణను సాల్వా తో సన్మానించిన రాయికల్ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్




**రాయికల్ మండలం జూలై,25( రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల కార్యవర్గ సమావేశం ఈరోజు నిర్వహించరు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ నారాయణని సాల్వాతొ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ సత్కరించారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ స్థాయి నుండి పార్టీ పరంగా రాష్ట్ర శాఖ ఓబిసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మత్స్య నారాయణను ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమం లో మండల కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్షులు ఆకుల మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యం రెడ్డి సురతాని భాగ్యలక్ష్మి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి ధర్మాజీపేట సర్పంచ్ వాకిటి గంగారెడ్డి శ్రీరామ్ నగర్ శ్రీరామ్ గౌడ్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీట్ లీకేజీకి నిరసనగా భారీధర్నా

### విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి మున్సిపల్ చైర్మెన్ కృష్ణారెడ్డి






**ఆందోల్ ప్రతినిధి జులై 26( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
జోగిపేట పట్టణములో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో నీట్ విద్యార్థులకు మద్దతుగా పెద్దఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భముగా మున్సిపల్ చైర్మెన్ యస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల వేలాది మంది అమాయక విద్యార్థులు బలి అయ్యారు దీనికి నిరసనగా దిల్లీలో ఉద్యమము చేస్తున్న నీట్ విద్యార్థులపై పాశవికంగా లాఠీఛార్జ్ చేసి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు అన్నారు.దిల్లీలో నీట్ విద్యార్థుల తరుపున ధర్నా చేస్తున్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పైన కేంద్ర ప్రభుత్వం విచక్షణ రహితముగా లాఠీ ఛార్జ్ చేసింది తక్షణమే చనిపోయిన నీట్ విద్యార్థులకు ఒక్కరికి కోటి రూపాయల చొప్పున సహాయం అందించాలి తక్షణమే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి అని డిమాండు చేశారుఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ జిల్లా నాయకులు దాకూరి వెంకటేశం కౌన్సిలర్స్ కోశికే రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ పట్లోళ్ల ప్రవీణ్ కోరబోయిన నాగరాజు నాని,తుపాకుల సునీల్,గొల్ల శరత్ బాబు,కో ఆప్షన్ మెంబెర్స్ జీషాన్,ప్రవీణ్,ఆత్మ కమిటీ సభ్యుడు ఖలీద్,నాయకులు రాజిరెడ్డి,దాకూరి శ్రీనివాస్,చింతకుంట శివ,బేగారి అనిల్, సైలాన్,గౌహెర్ అలీ,కొత్త శ్రీశైలం,ఆకుల నందు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,పృథ్వీరెడ్డి,చోటు,తేజగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## లోకియానాయక్ తండ, మంత్య నాయక్ తండ లో ఓల్టేజీ సమస్యను తీర్చిన విద్యుత్ అధికారులు!

### కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు!!



**రాయికల్ మండలం జూలై,25 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మంత్యనాయక్ తండా గ్రామ పంచాయతీ నందు మంథ్య నాయక్ తండా,లోక్యా నాయక్ తండా లో గత కొద్ది సంత్సరాలుగా కరెంట్ లోటు సమస్య అధికంగా ఉండే ఇట్టి సమస్యను ఏఈ రాజేశం అలాగే కొత్తగా వచ్చిన మా లైన్మెన్ ఆంజనేయులు ద్రుష్టికి తీసుకెళ్లడం తో మాకు రెండు 25కేవీ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి అధిక లోడ్ సమస్యను రెండు తండల విద్యుత్ సమస్యలు పరిష్కరించడం జరిగింది. మాకు ఎలాంటి విద్యుత్ సమస్యలు వచ్చినా మాకు అందుబాటులో అంటూ పరిష్కరిస్తారు దీనికిగాను మా పాలక వర్గం మరియు గ్రామ ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ రాజేశం,సబ్ ఇంజనిర్ శ్రీనివాస్,మహేష్,శ్రీనివాస్ ఎఎల్ఎం లు మా ఒడ్డెలింగాపూర్ మంత్యనాయక్ తండా చింతలూరు బోర్నపల్లి కి మరియు జగనాథ్పూర్ కి మంచి లైన్మెన్ ఇచ్చినందుకు ఎస్ ఈ సుదర్శనం డిఈ గంగారాం ఎ డి ఈ సింధు శర్మ కి మా మంత్యనాయక్ తండా ప్రజలు తరుపునధన్యవాదలుతెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం తిరుపతి ఉపసర్పంచ్ సూర్య నాయక్ పంచాయతీ కార్యదర్శి బి.మౌనిక వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్ తండా పెద్దమనుషులు యువకులు మరియు ఆశ వర్కర్ సుమలత గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క







**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 25 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో శనివారం సాయంత్రం జలసిరి కార్యక్రమం, విబిజి రామ్ జి పనులు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట, కానీ నినాదంతో భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రతి రైతు తమ పొలాలలో ఫామ్ పాండ్ నిర్మించుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలన్నారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.

విబిజి రామ్ జి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులలో దేశంలోనే ముందువరుసలో ఉన్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేద కూలీలందరికీ పని దినాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్

**పాఠాలు బోధించి సామర్థ్యాలు పరిశీలించి**
**సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్.**
**అన్ని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి.**
**భోజనం, చదువు, క్రీడలు ప్రతి విద్యార్థి దినచర్యలో ఉండాలి**
**సాధన ద్వారానే మంచి భవిష్యత్**
**చేగుంట మండలంలో కలెక్టర్ పర్యటన**
**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 25 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, అప్పుడే భవిష్యత్ కు మంచి మార్గం ఏర్పడుతుందని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని చేగుంట మండల పరిధిలో గల కేజీబీవీని కలెక్టర్ సందర్శించారు.ముందుగా 06,07 తరగతుల విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు, 08 వరకు టేబుల్స్ చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతిలో అన్ అకాడమీ తరగతులను పరిశీలించారు, ఫాస్ట్ మ్యాథ్స్, పుస్తకాల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు కొన్ని కంప్యూటర్లు మరమ్మతులు గురి కాబడినవని కలెక్టర్ తెలుసుకొని వెంటనే బాగు చేయించి అందరికీ అన్ అకాడమీ అందుబాటులో తీసుకురావాలన్నారు. వంట గదిలోకి వెళ్లి, , వంట సరకులను, సిద్ధం చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు..డైట్ చార్ట్ ప్రకారం వంటలు చేశారా? లేదా? అని అడిగి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ ఆరా తీశారు.కేజీబీవీ పరిసరాల చుట్టూ పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేజీబీవీ లలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అందరికీ అన్ని అంశాలు తెలియదని, ప్రతిరోజూ చదివితే తెలియని అంశాల మీద పట్టు సాధించవచ్చన్నారు.

ప్రతి పోటీ పరీక్షలో మ్యాథ్స్ తప్పనిసరిగా ఉంటుందని, ఫాస్ట్ మ్యాథ్స్ పుస్తకంలోని అంశాలను నేర్చుకుంటే గణితంలో ఉండే లెక్కల సాధన సులభ తరం అవుతుందని యూట్యూబ్ వీడియోల కంటే అన్ అకాడమీ తరగతులు చాలా ఉపయోగ పడతాయన్నారు.ప్రణాళికా ప్రకారంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్నీ బోధించాలన్నారుసమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని లికలెక్టర్లివిద్యాశాఖ అధికారులు ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, బి డబ్ల్యు ఓ హేమా భార్గవి, ఎంపీడీవో చెన్నారెడ్డి,గణాంక అధికారి నవీన్ కేజీబీవీ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# పటాన్చెరులో నిర్మించినసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి..

**సంతకాల సేకరణ ప్రారంభించిన సిపిఎం నేత కే రాజయ్య... -రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలి...**
**ప్రజల ప్రాణాలను కాపాడాలి... -పరిశ్రమలు, జాతీయ రహదారిపై రోజు ప్రమాదాలే....**



**సంగారెడ్డిజూలై 25( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
పటాన్చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని నేడు పటాన్చెరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద పారిశ్రామిక వాడైన పటాన్చెరులో 300 కోట్ల రూపాయలతో సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది పరిశ్రమలు ఉన్న పటాన్చెరు పాశం మైలారం పారిశ్రామిక వాడలో దాదాపు రెండు లక్షల పైగా కార్మికుల సంఖ్య ఉన్నదని అన్నారు. అనునిత్యం ఇస్నాపూర్ పటాన్చెరు ఇతర ప్రాంతాలకు ఎంతో మంది జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తూ అనేకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. వైద్య సదుపాయం కోసం చందానగర్, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. జాతీయ రహదారి మీదుగా అనునిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. కార్మికుల ప్రయోజనం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంటనే ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. గత సంవత్సరం పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందిన విషయం అందరికి తెలిసినది. కానీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉంటే అనేక ప్రమాదాలను అరికట్టడానికి, కార్మికుల ప్రాణాలను కాపాడడానికి, అవకాశం ఉండేదని అన్నారు. కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పట్లో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది అని గుర్తు చేశారు. సంవత్సరం పూర్తయిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. హాస్పిటల్ ను ప్రారంభం చేసే విషయంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా పై చేయి సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆ కారణంతో హాస్పిటల్ ప్రారంభానికి నోచుకోవడం లేదని అన్నారు. పటాన్చెరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభిస్తే అనేక ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరువు లోఅత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన పటాన్చెరువు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలనిడిమాండ్ చేశారు... లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి ఆందోళనను మరింత తీరుతానం చేసామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, సత్తిబాబు, ప్రదీప్, నిరంజన్, శివరాజ్, నర్సింగ్ రావు ఇతరులు పాల్గొన్నారు

# విద్యార్థులపై హాస్టల్ వార్డెన్ వేధింపులు?

**హాస్టల్ ఖాళీ చేయాలని విద్యార్థులను భయభ్రాంతులు - ఏఐఎస్ఎఫ్ ఆందోళన**




**ఎమ్మిగనూరు , జూలై 25,( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కోసిగిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులను హాస్టల్ వార్డెన్ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం హాస్టల్ ఎదుట బైఠాయింపు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల పట్ల వార్డెన్ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందని విమర్శించారు. హాస్టల్లో 80 మందికిపైగా విద్యార్థులు ఉంటూ చదువుకుంటున్నప్పటికీ వారిని మానసికంగా, భౌతికంగా ఇబ్బందులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకుండానే వార్డెన్ స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలను ఇంటికి తీసుకెళ్లాలని, సోమవారం నాటికి హాస్టల్ ఖాళీ చేయాలని చెప్పడం అన్యాయమని అన్నారు. నిరుపేద విద్యార్థులకు అండగా నిలవాల్సిన వార్డెన్ వారినే హాస్టల్ నుంచి వెళ్లిపోవాలని చెప్పడం బాధాకరమన్నారు.

హాస్టల్‌కు వచ్చిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న అధికారులపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులు వార్డెన్‌కు వత్తాసు పలుకుతున్నారని కూడా ఆరోపించారు.

జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు, ధర్నాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రవి, సురేష్, మల్లికార్జున, నరేష్, వంశి, అమ్రేష్, చందు, అజయ్ కుమార్, ఈరన్నతో పాటు పలువురు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ నంద్యాల -4 నందు ఘనంగా నిర్వహించిన విద్యార్థి సాధారణ ఎన్నికలు



**నంద్యాల, జూలై 25 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాలలోని చామకాలవ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల యందు శనివారం నాడు విద్యార్థి సాధారణ ఎన్నికలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికలను ఏజీఎం సురేష్ గారి ఆధ్వర్యంలో ఆర్ ని కోటయ్య చౌదరి, ప్రిన్సిపాల్ రఘునాథ రెడ్డి, డీన్స్ శామిమియా, ఇబ్రహీం ఖలీల్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం, ప్రజాస్వామ్య విలువలు మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఎన్నికలు ఎంతో దోహదపడతాయని పాఠశాలయాజమాన్యం పేర్కొంది. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులు సిబ్బందిని మరియు క్రమశిక్షణతో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించడమైనది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా విజయవంతంగా ముగిసినది.

## పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన అర్జీలపై లబ్ధిదారులతో

# స్వయంగా ఫోన్‌లో మాట్లాడిన జిల్లా కలెక్టర్

**ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**ప్రతి అర్జీని నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జులై 25 (రిపబ్లిక్ న్యూస్):**
పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించి పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కార ప్రక్రియపై కలెక్టర్ ఫోన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించి పరిష్కరించిన అర్జీలకు సంబంధించి వారి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యాయా, అందించిన సేవలపై వారు సంతృప్తిగా ఉన్నారా అనే విషయాలను ఫోన్ ద్వారా నేరుగా అడిగి తెలుసుకుంటూ, పరిష్కారాల నాణ్యతను



సమీక్షించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద ఆర్థిక సహాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు సమర్పించిన తలారి రామయ్య, షేక్ మసుంబితో జిల్లా కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. సంబంధిత అధికారుల చర్యల ఫలితంగా అన్నదాత సుఖీభవ పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు వారు జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, వ్యవసాయ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన పలు అర్జీలపై కూడా సంబంధిత అర్జీదారులతో జిల్లా కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కార స్థితిని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్య పరిష్కారమైన వెంటనే సంబంధిత అర్జీదారులకు స్వయంగా సమాచారం అందించి, వారి సంతృప్తిని నిర్ధారించడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# విబిజి రాంజీ పథకం కింద ఒకే రోజు 1,000 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం

**49 వేల హెక్టార్ల నుంచి లక్ష హెక్టార్లకు ఉద్యాన పంటల విస్తరణ**

**రైతులకు మూడేళ్లపాటు ప్రభుత్వ అండ - స్థిరమైన ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, జూలై 25 (రిపబ్లిక్ న్యూస్):**
రైతులకు స్థిరమైన ఆదాయం, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం గడివేముల మండలం కొరటమద్ది గ్రామంలో ఒకే రోజు 1,000 ఎకరాల్లో పండ్ల తోటల పెంపక కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విబిజి రాంజీ పథకం కింద పండ్ల తోటల పెంపక కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 49,000 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, వాటి విస్తీర్ణాన్ని లక్ష హెక్టార్లకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయం అందించే ఉద్యాన పంటల వైపు అడుగులు వేయాలని సూచించారు. కొబ్బరి, నారింజ, మామిడి, జామ, సీతాఫలం, జీడిమామిడి వంటి సంప్రదాయ పండ్లతో పాటు డ్రాగన్ ఫ్రూట్, ఆవకాడో, అంజూర్, యాపిల్ వంటి అధిక ఆదాయాన్ని అందించే పంటలను ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. త్వరలో నంద్యాలలో పండించిన యాపిల్స్ కూడా మార్కెట్‌లోకి రానున్నాయని పేర్కొన్నారు. విబిజి రాంజీ పథకం ద్వారా గుంతలు తవ్వడం, మొక్కల సరఫరా, ఎరువులు, నీటి వసతి, సస్యరక్షణ వంటి అన్ని అంశాలకు ప్రభుత్వం మూడు సంవత్సరాలపాటు సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పావు ఎకరం నుంచి 2.5 ఎకరాల వరకు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులందరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ శ్రామికులు, రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించి పథకం అమలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఒక మహిళా రైతు కొబ్బరి తోట సాగు గురించి వివరించగా, మొక్కల కొనుగోలు నుంచి వాటి సంరక్షణ వరకు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. మొక్కలను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని, ఒకవేళ రైతులు స్వయంగా కొనుగోలు చేసినా వ్యయాన్ని ప్రభుత్వం తిరిగి వారి ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు.



మూడు సంవత్సరాలపాటు మొక్కల సంరక్షణ కోసం ఉపాధి హామీ మస్టర్ల ద్వారా నెలకు సుమారు రూ.2,200 నుంచి రూ.2,300 వరకు భృతి అందించడంతో పాటు మొత్తం రూ.1.15 లక్షల వరకు ప్రభుత్వ సహాయం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు మిశ్రమ పంటలు, ప్రత్యామ్నాయ సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాలు కలిపి సుమారు 30 రకాల విత్తనాలను చల్లే విధానాన్ని పాటించడం వల్ల నేలలో తేమ నిలిచి పంట దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామంలో పింఛన్లకు సంబంధించిన సమస్యలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒకే రేషన్ కార్డుపై ఉన్న అర్హులలో ఒకరికి మాత్రమే పింఛన్ అందుతున్నట్లయితే నిబంధనల ప్రకారం కార్డులను వేరు చేసి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేస్తేనే రోజుకు రూ.312 పూర్తి వేతనం లభిస్తుందని కలెక్టర్ ఉపాధి హామీ శ్రామికులకు వివరించారు. సాంకేతిక సహాయకులు సూచించిన కొలతల ప్రకారం పనులు చేయకపోతే కూలీలు రోజుకు రూ.40 నుంచి రూ.50 వరకు నష్టపోతున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 2.5 లక్షల మంది ఉపాధి కూలీలు ఉన్నందున ఈ నష్టం సంవత్సరానికి దాదాపు రూ.100 కోట్ల వరకు చేరుతోందన్నారు. ప్రతి శ్రామికుడు పూర్తి స్థాయిలో పని చేసి ప్రభుత్వ కల్పిస్తున్న పూర్తి వేతనాన్ని పొందాలని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో పశువుల నుంచి మొక్కలను రక్షిస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో తోటలను సంరక్షించి ఉద్యాన సాగును లాభదాయకంగా మలుచుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, సాంకేతిక సహాయకులు, రైతులు, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి మంత్రాలయం సమస్యలు

**పరిష్కారం దిశగా టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి వినతి**



**మంత్రాలయం, జూలై 25 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్‌తో పాటు మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను ప్రత్యేక వినతిపత్రం ద్వారా ముఖ్యమంత్రికి అందజేశారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రాలయం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, సాగునీరు, మౌలిక వసతులు, ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు.

# పీజీఆర్ఎస్ అభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం

**మెప్మా పీడీ వెంకటదాస్**




**రిపబ్లిక్ న్యూస్ నంద్యాల క్రైం జూలై 25-:** ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సమర్థవంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)పై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం మెప్మా కార్యాలయంలో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటదాస్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదుల పరిష్కారంపై తమ అభిప్రాయాలను క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా నమోదు చేయవచ్చన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలు ప్రభుత్వ సేవల నాణ్యతను పెంపొందించడంలో కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ అభిప్రాయాలను నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4తో పేద విద్యార్థుల చదువులకు భరోసా..

**సీఎం చంద్రబాబు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ -ఎంపీ బస్తిపాటి నాగరాజు చొరవతో ముందుకొచ్చిన వ్యాపారవేత్త రవిచంద్ర**

**ఆరుగురు విద్యార్థులకు రూ.3.17 లక్షలకుపైగా ఆర్థిక సహాయం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 25)**
రాష్ట్రంలోని పేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ పావర్టీ ఎలిమినేషన్) కార్యక్రమం కర్నూలు జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు వరంగా మారింది. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చొరవతో స్థానిక వ్యాపారవేత్త రవిచంద్ర ముందుకు వచ్చి ఆరుగురు పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించారు.

కర్నూలు మండలం పంచలింగాల గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులతో పాటు దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి చెందిన ఒక విద్యార్థి, కౌతాళం మండలం ఆడసలదిన్నె గ్రామానికి చెందిన మరో విద్యార్థి తమ చదువుల కొనసాగింపునకు ఆర్థిక సహాయం అందించాలని ఎంపీ నాగరాజును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఎంపీ, వ్యాపారవేత్త రవిచంద్రతో మాట్లాడి పీ4 కార్యక్రమం కింద విద్యార్థులకు సహాయం అందించాలని కోరగా ఆయన వెంటనే అంగీకరించారు.

ఈ సందర్భంగా పంచలింగాల గ్రామానికి చెందిన దుదేకుల సమీరాకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫీజు కోసం రూ.82,000, సూర్యనారాయణ రెడ్డికి యూకేజీ ఫీజు కోసం రూ.24,000, జయధర్ రెడ్డికి మూడో తరగతి ఫీజు కోసం రూ.38,900, మానవిత సాయి రెడ్డికి ఐదో తరగతి ఫీజు కోసం రూ.41,800, పి.కోటకొండ గ్రామానికి చెందిన మంగలి గోవర్ధన్‌కు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫీజు కోసం రూ.65,000, ఆడసలదిన్నె గ్రామానికి చెందిన మాల పల్లవికి బీఎస్సీ నర్సింగ్ మూడో సంవత్సరం ఫీజు కోసం రూ.66,000 చొప్పున మొత్తం రూ.3,17,700 విలువైన చెక్కులను అందజేశారు. ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవిని' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రవిచంద్ర కుమార్తె మైత్రేయి ఈ చెక్కులను విద్యార్థులకు అందజేశారు. పీ4 కార్యక్రమం ద్వారా పేద విద్యార్థుల విద్యకు చేయూత అందించడం పట్ల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, దాత రవిచంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రవాణాకు డిజిటల్ బాట

**యాప్‌లో నమోదుకు డీటీఓ పిలుపు**

**నంద్యాల క్రైం,జూలై 25-(రిపబ్లిక్ న్యూస్ ):**



రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని ఆధునికీకరించే లక్ష్యంతో రూపొందించిన ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో జిల్లాలోని లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, ఫ్లీట్ ఓనర్లు, రవాణా సంస్థలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి జి.వి. శివారెడ్డి కోరారు. ఈ యాప్ ద్వారా రవాణాదారుల వివరాలు ప్రభుత్వ డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థలో నమోదై, సేవలు వేగవంతం కావడంతో పాటు ధృవీకరణ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు. పేపర్‌వర్క్ తగ్గి, సమాచార మార్పిడి మెరుగుపడటంతో పాటు కొత్త వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని రవాణాదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో నమోదు చేసుకోవాలని డీటీఓ విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com